ప్రార్థన చెయ్యగా శ్రీ స్వామి మరలా రాత్రి స్వప్నంలో దర్శనమిచ్చి వారు చెప్పదలచిన విషయాన్ని స్పష్టంగా చెప్పినారు. ప్రార్థించిన వెంటనే మరలా స్వప్న దర్శనమిచ్చి చెప్పడం ఎంతగొప్ప విషయమో యోచించండి.

## ప్రచురణల కొరకు సంప్రదించండి :

## స్వామి కృప పబ్లికేషన్స్

గొలగమూడి (పోస్టు),
(వయా) సర్వేపల్లి - 524 321. నెల్లూరు జిల్లా.

## గమనిక

శ్రీ స్వామివారికి దక్షిణ పంపేవారు
ది రిసీవర్ - భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి
హ్యుమేనిటేరియన్ మిషన్,
గొలగమూడి (పోస్టు), (వయా) సర్వేపల్లి
నెల్లూరు జిల్లా - **524 321.**
అడ్రసుకు పంపమనవి వ్యక్తిపేరుతో పంపరాదు



# స్మృతి మాత్ర ప్రసన్నాయ నమః



# భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి

సేకరణ : **పెసల సుబ్బరామయ్య**

గొలగమూడి, నెల్లూరు జిల్లా - **524 321.**

# స్మృతి మాత్ర ప్రసన్నాయ నమః

కొంత మందిని పిలచిన వెంటనే ఆదుకొంటున్నారు. మరి కొందరిని పిలువకుండానే ఆదుకొంటున్నారు, ఇంకా కొందరిని ఎన్నోరోజులు ప్రదక్షిణలు, పారాయణలు, పొర్లు దండాలు, మ్రొక్కుబడులు చెప్పుకొన్నాక గాని ఆదుకోవడం లేదు ఈ భేద భావమేమిటని కొందరనవచ్చు, అందరు వ్యక్తుల పుణ్య, పాపాలు వారి సంస్కారాలు ఒక్కటిగా ఉండవు గదా ! మన సంస్కారాలు, మన పూర్వ పుణ్యము గూడా మనకు శ్రీ స్వామి వారి కృప కల్గించేందుకు సహాయపడుతాయి. మన లెక్కలో ఎంతో పుణ్యముంటే తప్ప మనం శ్రీ స్వామి వారికి మన కష్టం గూర్చి మొరపెట్టుకొనలేము, మొరపెట్టుకునేటప్పుడు మనమెంత విశ్వాసంతో మొరపెట్టు కొనుచున్నామో అనేది కూడా మన పుణ్యం మీద ఆధారపడి ఉంటుంది. అందుకే తెలిసికానీ తెలియక కానీ పుణ్యాకర్మ లాచరించడం మన విధి యని పెద్దలు చెప్పారు. ఏ జీవికి ఉపకారం చేసినా పుణ్యమని, ఏ జీవికి అపకారం చేసినా పాపమని మహనీయుల అభిమతము. దీని కంటే పైస్థాయి పుణ్యం - భగవంతుని దివ్యలీలను మననం చేయడం, పూజించడం. భగవంతుడు మన నుండి కోరేది మన మనస్సు, కాలము మాత్రమే నిత్యం ఒకే కాలంలో పూజ, స్మరణ, పారాయణ చేయడం ముఖ్యము. పూజ, పారాయణ వగైరా చేసేటైంలో మన ఆత్మీయులు వచ్చారని మన నిత్య కృత్యం వదలడం మంచిదికాదు. పూజ, పారాయణ



కాలంలో మన సేవ అవసరమై వచ్చే వారికి పూజ కంటే ముందు వారి రూపంలో భగవంతుడే వచ్చారనే భావంతో వారికి మన సేవనందించడం ముఖ్యం. ఇలా చేస్తుంటే మన పుణ్యం పెరిగి మనకు శ్రీ స్వామి వారికృప పిలువగానే లభిస్తుంది.

1. 24.08.1982 న శ్రీ స్వామివారు సమాధి చెందారు. 16.09.1986 న విజయనగరంలో ఒక సాయిబాబా భక్తురాలింటికి వచ్చి శ్రీ స్వామి బిక్ష అడిగి స్వీకరించారు. అది జరిగిన 8 రోజులకు శ్రీ స్వామివారి చరిత్ర వారింటికి చేరింది. అందులో శ్రీ స్వామి వారి ఫోటోను బట్టి ఎనిమిది రోజుల క్రిందట వారింటికి వచ్చి బిక్ష ఆవుకు పెట్టి, చారు మాత్రమే త్రాగిన మహనీయుడు వారేనని ఆ తల్లి చెప్పగా, ఆమె కుమారుడు మరొక్కసారి దర్శనమిమ్మని ఆర్తితో శ్రీ స్వామిని ప్రార్థించారు. స్మృతి మాత్రప్రసన్నులైన శ్రీ స్వామి 12-10-1986 న మరల దర్శనమిచ్చి వారిచ్చిన బిక్ష, దక్షిణ స్వీకరించారు. మరల మూడవసారి దర్శనమిచ్చి వారిచ్చే దుప్పటి తీసుకోవాలని ఆర్తితో శ్రీ స్వామిని ప్రార్థించగా 12-12-1986 న శ్రీ స్వామి దర్శనమిచ్చి దుప్పటి కప్పించుకొని దక్షిణ స్వీకరించి వెళ్ళారు. విజయనగర గ్రామస్తులు ఎందరో టూరిస్టు బస్సులు వేసుకొని వచ్చి శ్రీ స్వామివారి సమాది దర్శనం చేసుకొన్నారు.

2. నెల్లూరు లోని కుడుములు జయమ్మ అనే వారి మూడు నెలల పసిబిడ్డకు రెండు నెలలు రక్త విరోచనములయ్యి ఎన్ని మందులు

వాడినా తగ్గలేదు. సరికదా ఒకరోజు కంటిలో నుండి కోడిగుడ్డు సోనలాంటి జిగురు పదార్థం బొళిక్కిన పడింది. వారు భయపడి కంటి డాక్టరు వద్దకు తీసుకొని వెళ్ళగా, డాక్టరు పరీక్షించి రెండు కండ్లలోను నల్లగ్రుడ్డే లేదు. ఇది వైరస్ జబ్బు పూర్తిగా కన్నంతా తినివేసిందని ఇంక మద్రాసు వెళ్ళినా ప్రయోజనం ఉండదు అని చెప్పి పంపించి వేశారు. అట్టి దయనీయ స్థితిలో వారింటి ప్రక్కన ఒక శ్రీ స్వామి భక్తులు గొలగమూడి తీసుకు వెళ్ళి శ్రీ స్వామిని శరణు వేడితే శ్రీ స్వామి తప్పక కంటి చూపు ప్రసాదిస్తారని గట్టిగా చెప్పారు. వారదే విధంగా గొలగమూడి వచ్చి శ్రీ స్వామిని దర్శించి బిడ్డకు ఏ మాత్రం కంటి చూపు వచ్చినా 20 రూ/–ల కర్పూరం వెలిగించి, బిడ్డ తల నీలాలు ఇస్తానని, ఐదు వారాలు శ్రీ స్వామివారిని దర్శిస్తానని మ్రొక్కుకుని వెళ్ళారు. శ్రీ స్వామివారి పవిత్ర సమాధికి తాకించి యిచ్చిన నువ్వుల నూనె కంటిరెప్పలకు రాయసాగింది వారం రోజుల లోపల బిడ్డ రెండు కళ్ళలోను నలగ్రుడ్డు చక్కగా ఏర్పడి స్పష్టంగా చూడ గల్గడమే కాక గత రెండు నెలలుగా బాదిస్తున్న రక్త విరేచనాలు పూర్తిగా నిలచి పోయాయి. స్మృతి మాత్ర ప్రసన్నులైన శ్రీ స్వామివారు జనకారి పోయిన కళ్ళకు తిరిగి చూపు ఇచ్చారంటే విశ్వాసంతో ఇక్కడ కొచ్చి ఏదనుకుంటే అది అయ్యేదే గదయ్యా అన్న మాట అక్షరాల నిజమన్న మాట.

3. నెల్లూరులోని ఇరగా శ్రీదేవమ్మగారి మూడు సంవత్సరముల



బిడ్డకు జ్వరం వచ్చి రెండు కాళ్ళు చచ్చుబడి ముడుచుకు పోయాయి. మద్రాసు డాక్టర్లు అది పోలియో జబ్బని కరంటు వైద్యాలు చేసినా వేల రూపాయలు ఖర్చు పెట్టినా కాళ్లకు స్పర్శ రాలేదు. ఈ దుఃఖ పరిస్థితిలో వారి అన్నగారింట్లో శ్రీ స్వామి వారి పటం వద్ద ఆ బిడ్డను పడేసి ఆ తల్లి ఎంత సేపో ఏడ్చి, "స్వామి! నేను కడు బీదరాలను. నా బిడ్డ తిరిగి నడిస్తే స్వామివారి పటాలన్నిటికి పూలమాలలు సమర్పించి, 28 కిలోల బియ్యం, ఒక వంద విస్తరాకులు సమర్పించుకుంటానని ఎలాగైనా నన్ను కరుణించమని" వేడుకున్నారు. స్మృతిమాత్ర ప్రసన్నులైన శ్రీ స్వామివారు ఆ తల్లికి మరుసటి రోజు రాత్రి స్వప్నంలో ఒక డాక్టరుగా కన్పించి సూది తీసుకొని ఆ బిడ్డ యొక్క రెండు అరికాళ్ళలోను అనేక సార్లు పొడిచి మందుల పెట్టె తీసుకుని వెళ్ళిపోయినట్లు స్వప్న దర్శనమిచ్చారు. తెల్లవారి వారి బిడ్డ నిద్రమంచం నుండి లేచి నడిచాడు. పోలియో వ్యక్తికి కాళ్ళు తిరిగిపని చేయడం ఎంత గొప్ప వింతో చూడండి.

4. బద్వేలి వాస్తవ్యులు తెనాలి కోదండరామయ్య గార్కి గుండె జబ్బురాగా డాక్టర్లు వాల్వులు తీసేసి క్రొత్త వాల్వులు అమర్చాలని ఓపెన్‌హార్టు ఆపరేషన్ చెయ్యాలని చెప్పగా వారు మందులతో నయం చెయ్యమని కోరగా వారు మందులిచ్చి రెస్టుగాఉండాలని చెప్పినారు. వారు మాత్రం స్వామీ ఈ మందులు, ఆపరేషన్లు నేను భరించలేను, రక్షించినా భక్షించినా మీదే భారం అని 5 కి.మీ. నడిచి వచ్చి, ఆర్తితో శ్రీ స్వామి

వారికి విన్నవించుకున్నారు. శ్రీ స్వామి వారు స్వప్న దర్శనమిచ్చి, "అయ్యా నా అవతార కార్య ప్రచార నిమిత్తం నిన్ను ఉపయోగించు కుంటున్నాను. కనుక నీకు నేను ఆపరేషన్ చేస్తాను". అని చెప్పారు. అలాగే వారికి స్వప్నంలో డాక్టరుగారు ఓపెన్ హార్టు సర్జరీ చేసి "అయ్యా వాల్వులు బాగానే ఉన్నాయే ఆపరేషన్ చెయ్యడం వృధా అయిందే" అని చెపుతున్నారు. స్వప్నం నుండి మేల్కొన్న క్షణం నుండి మరలా గుండె నొప్పి రాలేదు. మద్రాసు వెళ్ళి డాక్టరుకు చూపించగా వారు పరీక్ష చేసి ఇంతకు ముందు వాల్వులలో క్రొవ్వు వున్నందున పని చేయలేదు. ఇపుడు క్రొవ్వంతా కరిగిపోయినందున బాగా పని చేస్తున్నాయి. ఇక ఆపరేషన్ అవసరం లేదని తీర్పు చెప్పారు.

5. శ్రీహరికోటలో ఒక సాయిబాబా భక్తురాలికి ఏడు సంవత్సర ముల నుండి బ్లీడింగ్‌తో బాధపడుతూ ఎన్నో వైద్యాలు చేసి ఆస్థంతా ఖర్చు చేసి అప్పుల పాలైనా తగ్గ లేదు. అట్టి సంకట పరిస్థితిలో శ్రీ స్వామి లీలలు గల చిన్న పుస్తకం 5,6 సార్లు పారాయణ చేసారు. పారాయణ మధ్యలో శ్రీ స్వామివారు "నా దగ్గర కొస్తే గదా బాగు చేసేది, ఇక్కడ ఉంటే ఎట్లా బాగౌతుంది" అని పలికినట్లుగా అనిపించిందిట. వారు వెంటనే ఆ పుస్తకం అట్ట మీద ఉన్న శ్రీ స్వామి వారి ఫోటోకు నమస్కరించి "స్వామి ఏడు సంవత్సరములుగా బాధపడుచున్నాను. సాయంకాలమునకు నాకేదయినా గురి ఏర్పడితే రేపు తప్పకుండ మీ దర్శనం చేసుకుని 108



ప్రదక్షిణాలు చేస్తానని చెప్పుకున్నారట. స్మృతి మాత్ర ప్రసన్నులైన శ్రీ స్వామివారు వారికి ఆ సాయంకాలమునకు పూర్తిగా బ్లీడింగ్ లేకుండా చేశారు.

6. గూడూరులోని వినుకొండ రామమూర్తి గార్కి గుండెనొప్పి, పొగత్రాగవద్దని డాక్టరు చెప్పినారు. కానీ వారు ఆ దురభ్యాసం మాన లేకపోతుండగా వారి భార్య వారి భర్తగారి పొగత్రాగు దురభ్యాసం పోగొట్టి వారికి ఆరోగ్యం చేకూర్చమని శ్రీ స్వామి గారిని ప్రార్థించుకున్నారు. స్మృతిమాత్ర ప్రసన్నులయిన శ్రీ స్వామి గారు ఒకరోజు ఆమె స్వప్నంలో తన భర్తగారిని కర్ర తీసుకొని తరుముతుంటే పరుగెత్తి ఇద్దరూ అలసిపోగా వారి భర్తగారు ఒక డోలికుక్కి మంచంలో పడిపోయినట్లు, అప్పుడు కూడా వారి నోటిలో సిగిరెట్టు ఉంది. దొంగనా కొడకా, సిగిరెట్టు త్రాగుతావా? అంటూ వారి నోటిలోని సిగిరెట్టు శ్రీ స్వామివారు పీకి అవతల పారేసినారు. స్వప్నం ముగిసింది. తెల్లవారి నుండి వారికి ఆ దురభ్యాసం వదలిపోయింది.

7. నిజామాబాద్ జిల్లా బోరేగాం నివాసి సుభాష్ గార్కి 20 వేల అప్పుతీర్చుటకు ఇల్లు అమ్మకానికి పెట్టాడు. శ్రీ స్వామివారి చరిత్ర పారాయణ చేస్తూ శ్రీ స్వామి వారిని ప్రార్థిస్తే శ్రీ స్వామి వారు స్వప్న దర్శనమిచ్చి "పదిరోజులలో పని అయిపోతుంది" అని చెప్పి అట్లే 21 వేలకు ఇల్లు అమ్మకం చేయించి అప్పులు

తీరునట్లు అనుగ్రహించారు. వారికే మగ సంతతి నిమ్మని ప్రార్థించగా శ్రీ స్వామి అనుగ్రహంతో మగ సంతానం కలిగింది. హుండీలోని డబ్బు పంపడం అశ్రద్ధ చేస్తే ఇంత మొత్తం హుండీలో ఉంది. వెంటనే పంపమని రెండు మార్లు అడిగి తెప్పించుకున్నారు.

8. నెల్లూరు జిల్లా సైదాపురం మండలం కట్టు మూడిపల్లె గ్రామ కాపురస్తుడు ఎస్. కె. మస్తాన్ ఇరవై సంవత్సరముల వయస్సు, 1987లో జ్వరం, తలనొప్పి, గొంతునుండి గుండె వరకు తీవ్రమైన మంట, నొప్పి, ఏ ఆహారము తినలేడు, పడుకోలేడు, కూర్చోలేడు. ఏది తిన్నా కక్కేసేవాడు, ఎముకల గూడైపోయాడు, చేయని వైద్యము చూడని డాక్టరు లేడు. రెండు నెలలు చిత్ర హింసల్లో ఉన్నాడు. ప్రక్కింటి ఆమె సలహాపై సాంబ్రాణి కడ్డీలు నట్టింట వెలగించి నా బిడ్డకు ఆరోగ్యం బాగుంటే గొలగమూడికి తీసుక వస్తాను స్వామి, అని కన్నీటితో ప్రార్థించింది. చిత్రాతి చిత్రంగా అలాప్రార్థించిన ఐదునిమిషాలకే అన్నంతిని కొండంత బలం వచ్చి తెల్లవారి గొలగమూడి వచ్చాడు.

ఒకరోజు పైరైన ఆవును తరుముకొని ఆ గ్రామ ఆ బోతు ఎద్దు వీధిన పరుగెత్తుతున్నది. స్వామి అన్ని జీవులలోను వెంకయ్య ఉన్నాడన్నారుగదా. ఈ ఎద్దుకూడా మీరే అయితే పదినిమిషాలలో ఆ ఎద్దు మా యింటికి రావాలి అని పై అనుభవంగల మస్తాన్ ప్రార్థించాడు. ఆవును తరుముకునే ఎద్దు



ఆవునువదిలే ప్రశక్తే ఉండదు. కానీ ఎంతో చిత్రంగా ఆ ఆవును వదిలేసి మరుక్షణంలో ఆ ఎద్దు వీళ్ళ వాకిటిముందు కొచ్చి నిలబడింది. గడ్డిపెడితె తిని నీళ్ళుత్రాగివెళ్ళింది. స్మృతిమాత్ర ప్రసన్నుడైన శ్రీ స్వామివారు ఇతర జీవుల నుండి కూడా మన ప్రార్థన విని అనుభవమిస్తున్నారు. ఈ మస్తాన్ తన గ్రామంలో జెండా ఉత్సవం చెయ్యాలని సంకల్పించి చేయుటకు ప్రయత్నిస్తుంటే గ్రామస్తులు ఆటంకపరచగా ఆ భక్తుడు శ్రీ స్వామివారిని ప్రార్థించగా " శ్రీ స్వామి వారు నేనున్నాను చేయ్" అని స్వప్న దర్శనమిచ్చి అభయమిచ్చి నిర్విఘ్నంగా, ఘనంగా ఆ కార్యక్రమం జరిపించుటే కాకుండా వారింటికి శ్రీ స్వామి వారు భౌతికంగా వచ్చి దర్శన మిచ్చినారు.

9. ఉచ్చూరు గ్రామం వై. శివరామయ్యగారు మూత్రపిండాల జబ్బుకు 60వేలు ఖర్చు పెట్టి ఆస్పత్రికి తిరిగి తిరిగి ఇక బాధ ఓర్చుకోలేక గొలగమూడి వచ్చి శ్రీ స్వామికి నెల నెలా 333 రూ/-లు హుండీలో జీవితాంతం వేస్తానని మ్రొక్కుకొని చచ్చినా బ్రతికినా మద్రాసుకు వైద్యానికి పోలేనని శ్రీ స్వామి వారి తీర్థము, విభూతే మందులని కన్నీటితో శ్రీ స్వామి వారికి విన్నవించుకోగా స్మృతి మాత్రప్రసన్నులైన శ్రీ స్వామివారు ఆ రాత్రికే స్వప్నంలో "ఉప్పులేకుండా ఒక పూట అన్నం తినయ్యా అను ఆదేశము ఇచ్చి వారి చేత వారి ఆదేశాన్ని ఆచరింపచేసి ఆరోగ్యం చక్క బరిచినారు. కొన్నాళ్ళ తర్వాత వీరికి స్త్రీ సుఖం నిషేదించారు. ఒకప్పుడు వీరా ఆజ్ఞ ఉల్లంగిస్తే వీరి తొడమీద

క్యాన్సర్ గడ్డలు పెట్టి డాక్టర్లు అడయారు క్యాన్సర్ ఆస్పత్రికి పొమ్మన్నారు. చేసిన తప్పు అంగీకరించి భార్యాభర్తలు చెంపలేసుకొనగానే క్యాన్సర్ గడ్డలు మందు లేకుండానే నయమయ్యాయి.

10. ఆదోని ఆర్. ఎ. ఎస్ శాస్త్రిగారు వారి 4 సం॥రాల పాపకు ప్రమాద పరిస్థితిలో నిలబడలేని స్థితిలో హస్పిటల్‌లో శ్రీ స్వామి వారిని "స్వామీ పాపకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరితే గొలగమూడి వచ్చి మూడు నిద్రలు చేస్తాము అని ఆవేదనతో మ్రొక్కుకున్నారు. స్మృతి మాత్ర ప్రసన్నులయిన శ్రీ స్వామి అర్ధగంటలలోనే ఆ అమ్మాయి మెడ నిలపడము, నిలబడడమే కాక వార్డంతా పరిగెత్తేటట్లు చేసారు. డాక్టరు రౌండ్సుకు వచ్చి బెడ్డు ఖాళీగా ఉండడము చూచి జరిగిన విషయము తెలుసుకొని ఆశ్చర్యపోయి ఇది దైవానుగ్రహముతో జరిగిన అద్భుతము కాని వేరొకటి కాదనినారు.

11. నెల్లూరు జిల్లా విడంపల్లి గ్రామస్తులు ఒకరికి ఏడెనిమిది నెలలుగా బ్లీడింగుతో చాలా బాధపడుతూ డాక్టరుకు చూపించగా పెద్ద ఆపరేషన్ చేయాలని చెప్పారు. వారు ఆపరేషన్ చేయించు కోవటానికి భయపడుచుండగా ఒకరు గొలగమూడికి పోతే ఎలాంటి జబ్బులైనా పోతున్నాయట, అక్కడికి పొమ్మని సలహా చెప్పగా ఆరోజే శ్రీ స్వామి దయతో వారి చరిత్ర గ్రంథము కూడా దొరికి చదువుట కూడా జరిగినది.



"స్వామీ నాకు ఈ బాధ నివారిస్తే మీ సమాధిని దర్శించి మూడు నిద్రలు చేసి పూలమాల, పొంగలి, సమర్పించు కుంటానని కన్నీటితో చెప్పుకున్నారు. నాటి రాత్రికే స్వప్నంలో గాలిలో గుర్రం మీద పోయే వృద్ధుని లాగ కనిపించి వారిని గుర్రం మీద కూర్చో పెట్టుకుని ఒక క్షణంలో గొలగమూడిలో దించి అదే శ్రీ స్వామి వారి మందిరము పొమ్మని చెప్పి వెళ్ళి పోయినాడు. ఆనాటి రాత్రికే స్మృతి మాత్ర ప్రసన్నుడయిన శ్రీ స్వామివారు వీరి బ్లీడింగు బాధను పూర్తిగా నివారణ చేశారు. తర్వాత ఆమె స్వామి వారి సమాధి దర్శించి తన మ్రొక్కుబడి తీర్చుకున్నారు.

12. నెలటూరి నరసింహంగారు షుగర్‌వ్యాధితో కాళ్ళు విపరీత బాధతో నడవలేని స్థితిలో బాధ భరించలేక చనిపోవాలని తలచి చివరగా శ్రీ స్వామివారిని దర్శించి చనిపోవాలని తలచి గొలగమూడి వచ్చి ఆటోలో నుండి ఇద్దరు మనుష్యుల సహాయంతో మందిరంలోనికి వచ్చి శ్రీ స్వామిని దర్శించి ఇంటికి వెళ్ళగా స్మృతి మాత్ర ప్రసన్నులైన శ్రీ స్వామి వారిని ఆ రాత్రి నుండే వారు కర్ర సహాయం కూడా లేకుండానే నడవకల్గేటట్లు చేసారు.

13. గూడూరు – అరవింద దేవిగారు వారి భర్తగారికి తలలో సోరియాసిస్ చుండ్రు వలన విపరీత బాధ, వారి అమ్మాయికి ఎన్ని సంబంధములు చూచిన ఒకటి కుదరక పోవుట ఈ రెండు సమస్యలు తీరాలని శ్రీ స్వామివారికి ఒక వారం అఖండ

నామ సంకీర్తన చేస్తామని చెప్పుకొని చేసినారు. వెంటనే శ్రీ స్వామి వారు ఒక రోజు స్వప్నంలో చిన్న పిల్ల వానిగా దర్శనమిచ్చి రెండు సమస్యలు తీరిపోతాయని చెప్పి కొద్ది రోజుల్లోనే రెండు సమస్యలు తీర్చారు.

14. పి.వి. సుమతిగారు ఉద్యోగం లేదని శ్రీ స్వామి వారితో "స్వామి ఒక వారం రోజులు చిన్న టీ కప్పు నిండా అన్నం, కూర, పెరుగు అన్నీ కలిపి తింటాను ఉదయం, సాయంత్రం కాఫీ త్రాగుతాను, టిఫిన్ కూడా తినను. వారంలో మీ చరిత్ర పారాయణ పూర్తి చేస్తాను, గొలగమూడిలోని సమాధి మందిరానికి నిత్యం 108 ప్రదక్షిణాలు చేస్తాను. "వారం రోజులలోగా ఉద్యోగం రావాలి" అని చెప్పుకుని చేయగా స్మృతి మాత్ర ప్రసన్నులయిన శ్రీ స్వామి ఉద్యోగం ఇప్పించారు. అంతకుముందు ఒక సంవత్సరం క్రిందట ఒక డిపార్టుమెంటుకు అప్లై చేసిన దానినుండి 89 రోజులు టెంపరరీగా ఉద్యోగమిచ్చి జాయిన్ కమ్మని ఆర్డరు వచ్చింది. తర్వాత కొన్ని రోజులకు పర్మినెంటుగా బ్యాంకులో మంచి ఉద్యోగం వచ్చింది.

15. శ్రీ.టి.ఎస్.ఎన్. శర్మగారికి ఒకసారి మోకాలునొప్పి విపరీతంగా పెట్టి కూర్చోలేక, నడవలేక చాలా బాధతో శ్రీ స్వామి చిత్రపటం వద్ద మొరపెట్టుకోగా ఆ రోజు రాత్రి స్వప్నంలో ఎవరో ఒక ముసలాయన నొప్పిపెట్టే మోకాలుపై బలంగా



తన్నుతున్నట్లు ఆ కలలో వీరు "అసలే నేను నొప్పి పుట్టి చస్తుంటే ఆ మోకాలు మీద తన్నుతున్నావేమిటయ్యా" అని గట్టిగా అరుస్తున్నట్లు కల శ్రీ స్వామి వారిని ప్రార్థించుకుని తిరిగి నిద్రపోయారు. తెల్లవారే సరికి వారికి మోకాలి నొప్పి మటు మాయమయింది.

16. ఆలపాటి శ్రీనివాస పూర్ణచంద్ర రావుగారి కుమారుని తీవ్ర ప్రమాద పరిస్థితిలో శ్రీ స్వామి వారి దగ్గరకు వచ్చి బాధ విన్నవించుకుంటే వెంటనే మరసటి రాత్రి స్వప్నంలో శ్రీ స్వామి "బిడ్డకు బాగుంటుంది నా మార్గాంలో నడుస్తావా" అని అడిగి స్వప్నంలో నే వారు సరే అనగానే మర్నాటి నుండి వారి బిడ్డ ఆరోగ్యము బాగుపడిపోయినది.

17. కాళహస్తిలో వేణుమలై అనే భక్తుడు ఏటిలో కొద్దిపాటి నీరు ఉండగా దాటుతుండగా నీటి ప్రవాహం నిమిషాలలో ఎక్కువై నడి ఏటిలో వారు చిక్కుకుని ప్రాణాపాయ స్థితిలో "స్వామీ నన్ను కాపాడు నీవే దిక్కు" అని అరిచాడు చిత్రంగా ఒకనడి వయస్కుడు అకస్మాత్తుగా వచ్చి ఏటి గట్టుకు చేర్చి చూస్తుండగా కళ్ళముందే అదృశ్యమయ్యారు. స్మృతి మాత్ర ప్రసన్నులైన శ్రీ స్వామి ఆ రూపంలో వచ్చి రక్షించారు. అలా అదృశ్యం కాకుంటే స్వామే రక్షించారని గుర్తేముంది.

18. ఎస్ వెంకటేశ్వర్లు గార్కి అకస్మాత్తుగా మెంటల్ వచ్చి అందరినీ రాళ్ళతో కొడుతూ పిచ్చి పిచ్చిగా నడుచుకుంటుంటే నెల్లూరులో

మెంటల్ ఆసుపత్రికి తీసుకువెళ్ళి వైద్యం చేయించారు. కానీ తగ్గలేదు. ఎవరో స్నేహితులు చెప్పగా గొలగమూడి తీసుకువచ్చి శ్రీ స్వామి వారిని ప్రార్థించారు. ఆ రోజు రాత్రి నిద్ర పట్టి కొద్ది నెమ్మదించి క్రమేణా రెండు రోజులలో పూర్తిగా స్వస్థత చేకుర్చారు శ్రీ స్వామి వారు.

19. శ్రీ భరద్వాజ మాష్టరుగారు శ్రీ వెంకయ్య స్వామి వారిని దర్శించమని పెసల సుబ్బరామయ్యకు అమేషా చెప్పేవారు. వారు "భూమి మీద దేవుడు, నీకు నమ్మకం కలగాలంటే పరీక్షించుకో, అని పరీక్ష కూడ వారే చెప్పినారు. ఎవరినుండి ఏమీ గ్రహించని శ్రీ స్వామివారు నన్నడిగి తినేందుకు పెట్టించుకోవాలనీ ఎవ్వరినీ తాకనివ్వని శ్రీ స్వామివారు నా చేత కాళ్ళకు నూనె పూయించుకోవాలని కోరుకుని సాయి నామం స్మరించుకోమని చెప్పారు. అదే విధంగా వారు శ్రీ స్వామి వారి చెంత సాయి నామం స్మరిస్తూ కూర్చుంటే శ్రీ స్వామికి కాపలాగా ఉన్న ఇద్దరు సేవకులు బుద్ధి పని చేయక ఒకేసారి ఇద్దరూ ఎటో వెళ్ళారు. సుబ్బరామయ్య సిద్ధంగా ఉంచుకున్న శెనగలు, బెల్లం పొడి శ్రీ స్వామి వారే అడిగి పెట్టించుకుని తిన్నారు. శరీరమంతా నూనె వారి చేత మర్దించుకున్నారు.

20. పె. సుబ్బరామయ్య శ్రీ సాయిచరిత్ర పారాయణలు చేసుకుని శ్రీ స్వామిని గురుపూర్ణిమనాడు వారింటికి బిక్షకు రమ్మని ప్రార్ధించగా శ్రీ స్వామివారు వారింటికేతెంచి బిక్ష స్వీకరించారు.



21. 1982లో వర్షాలు లేక నీటికి ఇబ్బంది పడుతున్న రోజుల్లో పాలకొండ సుబ్బారెడ్డిగారు బస్సులో పోతూ మనసులో "స్వామీ మీరు శరీరంతో ఉండగా మా బాధలు చెప్పుకుంటే తీర్చేవారు ఇప్పుడెవరితో చెప్పుకోవాలి" వర్షం లేక ప్రజలు అల్లాడుతున్నారే అని తన్మయత్వంగా అనుకున్నారు. వెంటనే శ్రీ స్వామివారు అతని మనో నేత్రానికి గోచరించి "అయ్యా నీ కోరిక లోకము కొరకు కదా ! నీ కొరకు గాదు. మూడు రోజులలో వర్షం కురుస్తుంది. అని చెప్పారు, అదే విధంగా వర్షమొచ్చి చెరువులు నిండి పంటలు పండాయి.

22. కొట్టుకూటి బుజ్జయ్య గార్కి ఒకసారి అనారోగ్యంగా ఉండి పత్యం కుదరదని శ్రీ స్వామి చెంతకు పోలేదు. అపుడు శ్రీ స్వామివారు చిట్టేపాళెంలో ఉన్నారు. బుజ్జయ్యగారు నాకు సత్కాలక్షేపం చేసేందుకు ఎవరూలేరు. శ్రీ స్వామి సేవకుడు రామానాయుడు నా చెంత నుంటే మంచిమాటలు చెబుతూ ఉండేవాడు. అని మనసులో శ్రీ స్వామివారిని స్మరించి బాధపడ్డారు, అదే సమయం లో శ్రీ స్వామివారు రామానాయుణ్ణి బుజ్జయ్యగారి చెంతకు గొలగమూడికి పంపించారు.

23. ఒకరోజు రోసిరెడ్డి గార్కి ఏదో పురుగు కరిచి కాలు ఎర్రగా వాచి నడవలేక పోయారు. నదికి స్నానమునకు పోయి శ్రీ స్వామి వారిని స్మరించి " నీవు తప్ప నాకు దిక్కెవరు తండ్రీ"

అని ఇసుక వేసి కాలును రుద్ది నీటితో కడిగి శ్రీ స్వామివారి చెంతకు వచ్చారు. సాయంకాలమునకు కాలు మామూలు స్థితికి వచ్చింది. ఆ రాత్రి శ్రీ స్వామివారు రోశిరెడ్డితో "స్నానానికి పోయిన దగ్గర చూచుకో అర్థమవుతుంది " అని హెచ్చరించారు. స్మరించినంత మాత్రాననే శ్రీ స్వామివారు వారి బాధను నివారించారని హెచ్చరిస్తూ తాను సర్వవ్యాపకుడను, సర్వజ్ఞుడను, సర్వసమర్థుడనని తెలుపుచున్నారు.

24. శ్రీ స్వామి సేవకులు బరిగెల నాగయ్య ఒకసారి కుడివైపున ప్రక్కటెముకల క్రింద నొప్పి విపరీతంగా వచ్చి గిలగిల తన్నుకొనుచూ బాధ భరించలేక "ఏమి స్వామీ కలియుగంలో భూలోకం వదలి వైకుంఠం చేరావా ? లేక నన్ను మరచావా ? స్వామీ అని భోరున దుఃఖంతో శ్రీ స్వామివారిని స్మరించారు. స్మృతి మాత్ర ప్రసన్నులు శ్రీ స్వామి వారు వారి మనోనేత్రంలో కన్పించి "నేనెక్కడికి పోయానమ్యా నీ వెంబడే ఉండ్లా" అని పలికారు. వారి నొప్పి వెంటనే అదృశ్యమైంది.

25. తూపిలి పిచ్చమ్మ శ్రీ స్వామివారికి భక్తితో గుడ్డలు, ఉతికి సేవించుకునేది. ప్రభుత్వం వారు డబ్బు ఇవ్వగా వారికి లభించిన దయ్యాల స్థలంలో చిన్న కొట్టం వేసుకొని ఇంట్లో చేరింది కానీ శ్రీ స్వామి వారు ఒకసారి వచ్చి పాదం పెడితే అన్ని పీడలు పోతాయని ఆశతో శ్రీ స్వామి వారిని అర్థించింది. కొందరు సేవకులు అభ్యంతరం చెప్పారు. కానీ శ్రీ స్వామివారు



ఐదవ రోజున నన్ను క్రొత్త ఇంటికి తీసుకుపోండయ్యా" అని తొందర చేసి పిచ్చమ్మ ఇంటికి తీసుకు వెళ్ళేవరకు గోల చేసారు. ఆ విధంగా శ్రీ స్వామి వారు పిచ్చమ్మ కోరిక తీర్చారు.

26. శ్రీ ఆచార్య ఎక్కిరాల భరద్వాజగారు శ్రీ స్వామివారిని దర్శించుటకు ముందు ఇంటి వద్ద శ్రీసాయిబాబా గారి వద్ద అగరువత్తి వెలిగించి సాయీ! మీరు సకల సాధు స్వరూపులు, శ్రీ వెంకయ్య స్వామివారి రూపంలో వున్న మిమ్ములను దర్శించ వెళ్ళుచున్నాను వారి సన్నిధి ఆశీర్వచనము విశేషంగా లభించాలి అని ప్రార్థించి బయలు దేరినారు. అసలు నెల్లూరులో పది రోజులుంటామన్న శ్రీ స్వామి వారు అదే సమయంలో నెల్లూరు నుండి ఆ టైంలో బస్సు లేనందున వెంటనే జట్కా బండిలో గొలగమూడికి వచ్చేసారు. స్మృతి మాత్ర ప్రసన్నులయిన శ్రీ స్వామి, సాయి ఒకరే అని నిరూపించారు.

27. పెనవర్తి పోలు మస్తానయ్యగారి బర్రెకు ప్రమాదకరంగా జబ్బు చేసి నీళ్ళు, మేత తినకుండా ఉండగా వారి తమ్ముని కొడుకు 8 సం॥ల పిల్లవాడు వచ్చి వెంకయ్య స్వామి విభూతి పెడతాను పెదనాయనా అని పెట్టాడు. ఆ రాత్రి ఆ పిల్లవాడు కలలో స్వామి వచ్చాడు స్వామి వచ్చాడు అని కలవరిస్తున్నాడట కొంత సేపటికి బర్రె లేచి మేత తినటం మొదలుపెట్టింది తెల్లవారి వారు శ్రీ స్వామి వారిని దర్శిస్తే "నీ గొడ్డుకు రాత్రి బాగుండ్లాయ్యా" అన్నారు. స్మృతి మాత్ర ప్రసన్నులయిన

శ్రీ స్వామి దయతో బర్రెకు ఆరోగ్యం చక్కబడినదని తెలియపరిచారు.

28. వల్లపురెడ్డి నారాయణరెడ్డిగారు మద్రాసులో కారు కొన్నారు, కాని సి-బుక్కు విషయంలో కొన్ని యిబ్బందులెదురైనవి. ఎన్నిమార్లు తిరిగినా పని కాలేదు. ఇట్టి సమయంలో ఒకరోజు పెనవర్తిలోని వారి ఇంట్లో శ్రీ స్వామి వారి పటానికి ఇలా విన్నవించుకున్నాడు "స్వామీ ! ఎన్ని మార్లు తిరిగిన నాకారు విషయం అలాగే పెండింగుగా వుంది. ఇక మూడు రోజులలో మరలా మద్రాసుకు వెళ్ళబోతున్నాను. ఈ సారైనా పని అయ్యేటట్లు దయచేయండి" అని ప్రార్థించారు, మూడవరోజు మద్రాసు పోతూ శ్రీ స్వామివారిని గొలగమూడి లో దర్శించి తాను వెళ్ళేపని గూర్చి విన్నవించగా శ్రీ స్వామి వారు మూడు రోజుల నాడే నీ పని పూర్తి చేసిళ్ళయ్యా? అన్నారు ఇంట్లో వారి పటానికి విన్న వించిన వెంటనే పని చేశారని అర్థము.

29. రాయి లక్ష్మీనరసారెడ్డిగారి జత ఎద్దులు తప్పిపోయి ఎంత వెదికినా దొరకలేదు. రెడ్డిగారి భార్య ఒకనాటి రాత్రి "స్వామి సేద్యం ఎలా చేసి కుటుంబాన్ని పోషించాలి? అని కన్నీటితో శ్రీ స్వామివారి పటానికి నమస్కరించి నిద్రపోయింది. ఆ రాత్రి స్వప్నంలో శ్రీ స్వామివారు మోకాళ్ళకు క్రిందంతా ముళ్ళు గీచుకుని రక్తం కారుతున్నది. నీ ఎద్దులు తోలుకువచ్చేసరికి చూడమ్మా నా కాళ్ళకు నెత్తురు ఎలా కారుతున్నదో" అన్నారు



మెలకువవచ్చి తలుపు తీసి చూస్తే నిజంగానే ఎద్దులు వాకిటి ముందున్నాయి. వాటి శరీరముల పై కూడా ముళ్ళకంప గీచుకుని రక్తం కారుతున్నది.

30. చెముడు గుంట ఆదెయ్యకు కాలు, చెయ్యి పడిపోయి మంచంలో పడి, మనిషి లేవదీస్తేనే లేచి కూర్చోగలిగేవాడు. ఆర్థిక స్థోమత లేక ఒక నెల ఏ వైద్యములేదు. ఒకరోజు శ్రీ స్వామి వారు గుర్తుకురాగా "తెల్లవారి కొంచెం నెమ్మదిగా ఉంటే నీ దర్శనానికి వస్తానని మ్రొక్కుకున్నాడు". ఆ తెల్లవారి ఎవరి సహాయము లేకుండానే లేచి కూర్చోగలిగాడు. వెంటనే శ్రీ స్వామివారి సన్నిధికి చేరారు. మొదట కర్ర సహాయంతో కాస్త నడవ గల్గినారు. మూడవరోజు శ్రీ స్వామివారు స్వప్నంలో "కర్ర లేకుండా నడువు చుదాలి" అన్నారు. తెల్లవారి కర్ర లేకుండా నడుస్తున్నారు. పక్షవాత రోగి మంచంలో లేచి కూర్చోలేనివాడు ఏ మందు వైద్యము లేకుండా కర్ర లేకుండా మూడవరోజుకు నడవడమెంత ఆశ్చర్య కర విషయమో ఆలోచించండి.

31. గోనుగుంట రామమ్మగారి బఱ్ఱె ఈనలేక మూడురోజులు బాధపడి కడుపులో దూడ చనిపోయిందని వైద్యుడు పరీక్షించి దూడను తీసి వేస్తే బఱ్ఱె బ్రతుకుతుందని చెప్పి దూడను తీసి ప్రక్కన పడేసి దూడను తీసేసి శుభ్రం చేయండి బఱ్ఱెకు ఇంజక్షన్ చేస్తానన్నారు. ఆమె "నా స్వామి నాకు దూడ లేకుండా చేస్తారా?

మూడు గంటలు చూసి కానీ దూడను కదిలించను. అని ఒక తుండు నీటిలో తడిపి తెచ్చి దూడపై కప్పి "స్వామి ఈ దూడ బ్రతికితే దీన్ని నీ ఆశ్రమానికి ఇస్తాను. ఒకరోజు పాలుతెచ్చి తమకు సమర్పిస్తాను" అని మ్రొక్కుకుని శ్రీ స్వామిని స్మరిస్తూ కూర్చున్నది. మూడు గంటలు కాకముందే దూడ కళ్ళు తెరచింది. డాక్టరు ఆశ్చర్యపోయి ఇది శ్రీ స్వామివారి మహిమేనన్నారు. చచ్చి బూడిదైనా రమ్మంటే వచ్చేదే గదయ్యా అన్న శ్రీ స్వామి వారి మాట పరమ సత్యమని నిరూపించారు. ఆ తల్లి విశ్వాసాన్ని ఏమని వర్ణించ గలము.

32. నెల్లూరు ఖాదర్ మస్తాన్ గారు రక్త విరోచనములతో బాధ పడుతూ మద్రాసు క్యాన్సర్ ఆసుపత్రిలో చూపించు కుంటే వైద్యులు క్యాన్సర్ అని నిర్ధారణ చేసి వెంటనే ఆపరేషన్ చేసి మలం ప్రేగు బయటకు పెడుతాము పది నెలలు ఆసుపత్రిలో ఉంటే బాగు కావచ్చును. లేకపోతే మరణం తథ్యం అన్నారు. ఆసుపత్రిలో మలం ప్రేగు బయట పెట్టుకుని ఆ బాధలు పడేకంటే మరణమే మేలని వారు ఇంటికి వచ్చేసారు. శరీరంతో ఉండగా శ్రీ స్వామివారిని దర్శించిన విషయము గుర్తు వచ్చి ఒకనాటి రాత్రి శ్రీ స్వామిని తలచుకొని ఏడ్చాడు. అదే రాత్రి స్మృతి మాత్ర ప్రసన్నులయిన శ్రీ స్వామి వారు స్వప్నంలో కనిపించి మంచంలో ఉన్న వారికి వెల్‌వెట్ గుడ్డతో విసురుతున్నారు. మెలుకువ వచ్చి చూచాడు. శ్రీ స్వామి వారు



నిజంగానే తన మంచం దగ్గర నుండి వెళ్ళిపోతున్నారు. ఆ తెల్లవారి నుండి వారికి రక్తం పడడం పూర్తిగా ఆగిపోయింది. వారం రోజులలో పూర్తి ఆరోగ్యవంతుడయ్యాడు. ఈ ఖాదర్ మస్తాన్ విశ్వాసము ఆర్తి ఏమని వర్ణించగలము. శ్రీ స్వామి వారికి మత బేధం లేదు. తనను ఆశ్రయించిన వారంతా తన బిడ్డలే గదా !

33. నెల్లూరు జిల్లా కోవూరులోని పి. కోటేశ్వరమ్మ గారి తల్లిగారికి మూడు దఫాలు రక్త విరోచనాలు మొదలై అస్థిపంజరంగా తయారయ్యి ఎలాంటి ఆహారము కడుపులోకి పోయినా ఎక్కువగా రక్త విరోచనమై శరీరమంతా విపరీతమైన బాధకు లోనయ్యేది, నెల్లూరులోని డాక్టర్లు ఆమెను పరీక్షించి "పొట్టలో పెద్ద క్యాన్సర్ గడ్డ బాగా పండి ఉంది ఏక్షణాన్నయినా అది పగిలి ఆమె మరణిస్తుంది. ఇది ఆమె చివరి దశ ఇంటికి తీసుకువెళ్ళండి. అని డిస్‌చార్జి చేశారు. అశ వదల లేక వారు మద్రాసులోని కాన్సర్ ఆసుపత్రికి తీసుకు వెళ్ళి వైద్యం చేయించాలని ప్రయాణ మవుతుండగా వారి యింటి యజమానురాలు శ్రీ వెంకయ్య స్వామి వారిని దర్శించండి రక్షిస్తారు అని చెప్పగా కోటేశ్వరమ్మ గారు "స్వామి మద్రాసు పోకుండా మీ దగ్గర కొస్తే డబ్బు ఖర్చు అవుతుందని నేను వైద్యం చేయించలేదని మా నాన్నగారితో సహా అందరూ నిందిస్తారు. నేను క్యాన్సర్ ఆసుపత్రికి పోతాను. కానీ అచ్చట క్యాన్సరు లేదని చెప్పి మా అమ్మకు ఆరోగ్యం బాగుంటే నీ

పటం పెట్టి పూజించుకుంటాను. అని పట్టరాని దుఃఖముతో కన్నీటితో ప్రార్థించగా వారి తల్లిగారికి మద్రాసు వెళ్ళే దారిలోనే వారి ఆరోగ్యం బాగుపడింది. అన్నీ తినగల్గినారు. రక్తం పడటం ఆగిపోయింది. మద్రాసులో డాక్టర్లు పరీక్షించి ఏజబ్బు లేదని నిర్ధారించారు. స్మరించిన వెంటనే శ్రీ స్వామివారు ఆదుకున్నారు. ఆమె ఎంత గొప్ప విశ్వాసంతో ప్రార్థించిందో ఆమె విశ్వాసం కొలవడం మనకు సాధ్యమా ?

34. ముదిగేడు గ్రామస్థులు కోడూరు యానాది రెడ్డిగారు 1985లో జబ్బుపడి ఏ ఆహారం తీసుకోలేక ఎన్ని మందులు వాడినా తగ్గక ఎముకలగూడై రోజుకు 30 విరోచనాలు అవుతుండగా డాక్టరుకు కూడా జబ్బు అంతుపట్టక ప్రాణం పై ఆశ వదిలేసుకున్నారు. అట్టి పరిస్థితిలో వారి మిత్రుడు అక్కిం వెంకట్రామిరెడ్డి వీరిని గొలగమూడికి వచ్చి శ్రీ స్వామి ఆరాధనలో పాల్గొంటే జబ్బు నయమవుతుందని బస్ దాకా వెళ్ళేందుకు బండి కట్టుకు వస్తానన్నారు, యానాది రెడ్డిగారు శ్రీ స్వామి దర్శనానికి వస్తానని చెప్పిన మరు క్షణంలో వారిలో చెప్పలేని మార్పు వచ్చింది. ఎవరి సహాయం లేకుండానే నడచి ఇంట్లోకి వెళ్ళి అన్నం పెట్టమని అన్నం తిని చన్నీటి స్నానం చేసి, ఉతికిన గుడ్డలు ధరించి బండి లేకుండానే రెండునెలలుగా అన్నం లేనివారు ఒక మైలు నడచి బస్సు ఎక్కి గొలగమూడి చేరి అచ్చట సర్వం భోంచేశారు. అది మొదలు వారి ఆరోగ్యం చక్కబరిచారు శ్రీ స్వామివారు. గొలగమూడికి వస్తానని తన



అంగీకారం తెలుపగానే అంత శక్తి వచ్చి శుభ్రంగా అన్నం తిని 1 మైలు నడవడమేమిటి ఇది ఊహ కందని లీల.

35. కోవూరు - కౌసల్యమ్మగార్కి కంటికి జబ్బు వచ్చి ఎందరు డాక్టర్లుకు చూపించినా అది బాగవ్వదని, రెండవ కన్నుకు కూడా ఆ జబ్బు వస్తుందని కనుక అకన్ను గ్రుడ్డు తీసి పింగాణి కన్ను అమరుస్తాము ఒక కంటి చూపుతో సరిపెట్టుకోమని తీర్పు చెప్పారు. వారు అంతులేని దుఃఖముతో ఏడ్చి నిద్రపోగా నిద్రలో స్మృతి రహిత ప్రసన్నులయిన శ్రీ స్వామివారు ప్రార్థన చేయకుండానే స్వప్నంలో ఏనాడో చనిపోయిన వారి నాన్నగారి రూపంలో కనిపించి “ఆడకురా, ఆడకురా” అని మూడుసార్లు పలికారు. ఆ కల యొక్క అర్థం తాను కూడా వారి నాన్నలాగ చనిపోతానని భావించింది. వారి అంతరాత్మలో శ్రీ స్వామి ప్రేరణ వలన “గొలగమూడి వెళ్ళు” అని ఒక అదృశ్య శక్తి తొందరచేయగ కట్టు బట్టలతో గొలగమూడి వచ్చి శ్రీ స్వామి వారి మందిరం వరండా వద్ద నిద్రపోతుండగా మూడవరోజున కలలో శ్రీ స్వామి కంటికి ఆపరేషన్ చేసినట్లు వారికి మెలకువ వచ్చి కన్ను స్పష్టంగా కనబడుట చూసి సంతోషం పట్టలేక పోయినారు. ఈమె చూపు రాగానే కృతజ్ఞతతో తలనీలాలు సమర్పిద్దామని తలచి మరల బోడిగుండుతో ఉండడం ఇష్టంలేక తలనీలాలు ఇవ్వలేదు. రెండురోజుల్లో తలంతా కురుపుల మయమై వారం రోజులు ఇంజక్షన్లు వేయించుకున్నా తగ్గక ఇది శ్రీ స్వామి వారి మహిమ అని గుర్తించి కురుపులు తగ్గితే

తప్పక తలనీలాలు ఇస్తానని చెంపలేసుకోగానే చిత్రంగా ఒక్కరోజులో కురుపులు మాయమైనాయి. ఈమె పూర్వ పుణ్యమేమోగాని ఎవ్వరి ప్రేరణ లేకుండానే ఈమెకై ఈమె కట్టు బట్టలతో గొలగమూడి తీసుకువచ్చారు. మ్రొక్కులు తీర్చకుంటే బాధలు తప్పవని పాఠం బోధించారు.

36. నెల్లూరులోని ట్రెజరర్ భార్య శ్రీమతి విమలమ్మ గారు శ్రీ స్వామి వారి గురించి శ్రీ భరద్వాజ మాస్టార్ గారి ద్వారా తెలుసుకున్నారు. కానీ శ్రీ స్వామిని దర్శించలేదు 89లో "స్వామీ నేను మీ అవధూత లీల గ్రంధాన్ని శ్రద్ధగా మూడు పారాయణలు చేసుకుంటాను. నా పారాయణ అనంతరం నా పిలుపు లేకుండానే మా ఇంటిలోని పారిజాత చెట్టు దగ్గర అలికి ముగ్గులు పెట్టిన స్థలంలో కూర్చుని నా ఆతిధ్యం స్వీకరించాలి. అది ఖచ్చితంగా 12-30, 1-30 గంటల మధ్యనే రావాలి. అని విన్నవించుకుని అట్లా అన్నీ పూర్తిచేసి శ్రీ స్వామి దర్శనానికి ఎదురు చూడగా స్మృతి మాత్ర ప్రసన్నులయిన శ్రీ స్వామివారు భౌతికంగా వచ్చి వారు పెట్టిన షరతుల ప్రకారం గానే వారి భిక్ష స్వీకరించి వారి నాశీర్వదించి స్పష్టంగా వచ్చినది శ్రీ స్వామియేనని నిరూపించుటకు వారి కళ్ళ ముందే రోడ్డు మీద అదృశ్యమయ్యారు. వీరి పారవశ్యం వల్ల పదిహేను రోజులు తాను కూర్చున్న చోటు నుండి కదలలేక వంట కూడా తన కుమారుని చేత చేయించారు. అది చాలదన్నట్లు గొలగమూడి శ్రీ స్వామివారి సమాధిని దర్శించిన ప్రతిసారి స్పృహతప్పి పడిపోయేవారు.



37. నెల్లూరులోని శ్రీ పాబోలు పిచ్చయ్యగార్కి కాలుమీద పెసరగింజంత వాపువచ్చి క్రమేణా టెన్నిస్ బాలంత లావైంది. మద్రాసు అడయారు క్యాన్సరు ఆస్పత్రిలో ఆపరేషన్ చేయించి కరెంటు పెట్టించి రెండు నెలలకు సూమారు 30,000 రూ॥ల ఖర్చుతో బయట పడ్డారు. రెండవసారి శరీరం మీద ఎక్కడైనా అట్లా వస్తే ప్రాణాపాయం అని డాక్టర్లు చెప్పినారు. మరల ఒక సంవత్సరానికే కాలిబొటనవేలు ప్రక్కవేలు మధ్య వచ్చి పెద్దదైంది. వారు వైద్యులు చెప్పిన మాటతో ప్రాణహాని భయంతో మానసికంగా తీవ్రంగా బాధ పడుచుంటే గొలగమూడిలోని వారి కుమార్తె సలహాపై శ్రీ స్వామివారికి ఒక చిన్న మ్రొక్కుబడి చెప్పుకుని ప్రార్థించారు. చిత్రంగా మరుసటి శనివారానికి ఏ వైద్యము చేయకుండానే ఆ కాన్సరు గడ్డ సంపూర్ణంగా మానిపోయింది. శ్రీ స్వామివారి అనుగ్రహం ఈ విధంగా అనుభవించాక కృతజ్ఞతతో వారిని ఆశ్రయించి సర్వస్య శరణాగతి చేయడం మన ధర్మం. అలా కాకుండా ధనానికే ప్రాధాన్యతనిచ్చి మనం శ్రీ స్వామివారికి దూరమవడం మన దౌర్భాగ్యమనుకోవాలి. అలాంటి దౌర్భాగ్యానికి గురికాకుండా రక్షించమని శ్రీ స్వామివారిని ప్రార్థిద్దాం.

38. చల్లా శ్రీరాముల శెట్టిగారు గత 15 సం॥ల నుండి శ్రీ స్వామివారి సేవలో అనికేపల్లి నుండి భిక్షాన్నం తెస్తున్నారు. 2002లో వారికి పక్షవాతం వచ్చి మాట, చెయ్యి, కాలు పనిచెయ్యలేదు మంచానపడ్డారు. వారి కుమార్తె వారింటికి తీసుకు వెడతానంటే

నేనీ పుణ్యభూమి వదలిరాను. ఇక్కడే మరణిస్తాను అని మొండి పట్టుతో గొలగమూడిలో ఉండిపోయారు. 3వ నాడు అతనికి స్వప్నంలో ఒక వ్యక్తి వచ్చి ఈతని ముందు కూర్చొని యేమయ్యా బాగాలేదా ! బాగుంటుందిలే ఇదిగో చక్కెర పట్టు అని శ్రీరాములు శెట్టిగారు పట్టిన ప్లాస్టిక్ సంచిలో వేశాడు. తెల్లవారే సరికి చేయి, కాలు తిరిగి స్పర్శపొంది, మూతి చక్కగా వచ్చి, నడవడం, మాట్లాడటం మొదలు పట్టారు. ఈ ఆపద నుండి శ్రీ స్వామియే రక్షించినట్లు స్పష్టంగా ముందే మరియొక స్వప్నదర్శనం ద్వారా తెలియపరిచినారు. ఇంత గొప్ప ఆపదనుండి రక్షించిన శ్రీ స్వామివారి యెడల ఎంత కృతజ్ఞతా భావముండాలో సాధకులకు బాగా తెలుసు. కానీ డబ్బు మీద ప్రీతి, సుఖేచ్ఛ మనలను శ్రీ స్వామివారు అనే పంట చేనుకు దూరం చేసి పరిగ ఏరుకునే దౌర్భాగ్యం పట్టిస్తుంది. డబ్బు మీద ప్రీతి, సుఖేచ్ఛను త్యాగం చేసి పంటచేను వదలకుండా ఉండే సద్బుద్ధిని ప్రసాదించమని శ్రీ స్వామివారిని హృదయ పూర్వకంగా ప్రార్థిద్దాం.

39. ఒంగోలు ఇస్లాంపేట పద్మగారు భరించరాని నడుముల నొప్పితో బాధపడింది. 500/- రూ ఖరీదు చేసే ఇంజక్షనులు 25 వేసుకున్నా నయంకాలేదు గొలగమూడి వచ్చి శ్రీ స్వామిని కన్నీటితో ప్రార్థించగా శ్రీస్వామి స్వప్నంలో వనమూలికలు చూపించి తెల్లివారి అవి కొని తిన్నాక వారి బాధలు పోగొట్టారు. ఈ మహాతల్లి ఇంటికి వెళ్ళి బిడ్డలను చూచి రావాలని తల్లడిల్లి



పోతున్నది. కానీ శ్రీ స్వామివారు చెప్పినంతవరకు ఇంటికి పోవద్దని తోటి భక్తుల ద్వారా శ్రీ స్వామివారే పలుకుచున్నారు. ఈమె ఏడుపు చూడలేక అనంత కరుణామయుడు స్వప్నంలో కనిపించి మూడు రోజులు వెళ్ళి వచ్చి వేయమని ఆదేశించారు. ఈమె ఇంటికి వెళ్ళి పదిరోజుల వరకు తిరిగి గొలగమూడి రాలేదు. అనంత కరుణామయుడైన శ్రీ స్వామివారు ఒంగోలులో ఆమెకు తిరిగి స్వప్నదర్శనమిచ్చి నీ వేమని చెప్పివచ్చావు, నీవు వెంటనే వస్తావా లేక తాకీదులు పంప మంటావా అని అడిగారు, అంతటితో ఆమె వెంటనే గొలగమూడి వచ్చి నలభై రోజులకు పైన సేవ చేస్తూ ఉండిపోయింది.

వీరి అనుభవం మనకు ఒక దివ్యబోధ చేస్తుంది. మన ఖర్మ బలీయంగా ఉండి మనమే సాధన చేయలేకుండా ఉండే దయనీయమైన స్థితిలో శ్రీ స్వామివారు కల్పించుకొని మన ఖర్మను ప్రక్కన ఉంచి మనకు పారాయణ, ప్రదక్షిణలు, శ్రీ స్వామి వారి సేవ చేసుకునే భాగ్యం కల్గిస్తారు. ఈ సాధనల ద్వారా మన ఖర్మను కరిగించుకొని మనం మన భవిష్యత్తును ఆనందమయం చేసుకొవాలని శ్రీ స్వామివారి అభిమతము అదిమనం గుర్తించక నా ఆరోగ్యం బాగుంది కదా ఇక ఇంటికి పోదామంటే మన ఖర్మ మన తోటే వచ్చి మనకు బాధలు తప్పవు. ఇందుకు జ్యోతి నగర్ భక్తురాలి అనుభవాలే ఉదాహరణ. ఈమెకు మనసు పనిచేయదు ఎవ్వరిని

గుర్తించలేదు. గుడ్లప్పగించి చూస్తుంది. నాటు వైద్యాలు, భూత వైద్యాలు, దాటింపులు, చాతబడులు అన్నీ విఫలమై మానసిక డాక్టరు దగ్గర నాలుగు వేలు ఖర్చయినా అణుమాత్రం తగ్గలేదు. గొలగమూడికి తీసుకువస్తే తెల్లవారి మామూలు మనిషైంది. శ్రీ స్వామివారు చెప్పినంతవరకు గొలగమూడిలో ఉండమంటే వినకుండా ఇంటికి వెళ్ళారు. మరలా మనసు పనిచేయలేదు. మరలా వస్తే నాలుగవరోజుకు నయమైంది. అప్పటికీ గొలగముడిలో ఉండకుండా ఇంటికి పోయారు. మరలా ఇనమడుగులో అక్కగారింటికి పోతే అక్కడ మరలా అనారోగ్యమై రాత్రి ఒంటి గంటకు ఆటోలో గొలగమూడి తీసుకువచ్చారు. ఈ దపా 10 రోజులకు బాగైంది. అప్పటీకీ ఉండకుండా చాలా కష్టం మీద నలభైరోజులు ఉండి శ్రీ స్వామివారి ఆదేశం లేకుండానే ఇంటికి వెళ్ళారు. ఆమెకు వివాహమై బిడ్డపుట్టినా శ్రీ స్వామివారిని తలచలేదు అప్పుడు మరలా అనారోగ్యమైంది. శ్రీ స్వామివారి పాలిట పడ్డారు. ఆ అనంత కరుణామయుడు ఈ కేసును ఏమి చేశారో నేను పట్టించుకోలేదు కనుక కర్మ బలీయంగా ఉండి మనం ఏ సాధన చేయలేనప్పుడు 1) మనకు శ్రీ స్వామివారి ఎడల విశ్వాసం కలగాలని 2) మనం అనారోగ్యంలో ఉంటే పారాయణ, ప్రదక్షిణలు, సేవ నామస్మరణల వంటి సాధనలు చేయలేమని మనకు ఆరోగ్యం ప్రసాదించి పై సాధనలు చేసి ఖర్మ క్షాళనం చేసుకోమని చెబుతారు. సాధనలు చేయకుంటే మన అనారోగ్యము మనకు



తప్పదని మనం పై అనుభవం నుండి చక్కగా గుర్తించాలని శ్రీ స్వామి వారి ఆదేశము.

40. గొలగమూడి నివాసురాలు వారికి మోకాలు నొప్పి భరించలేక కన్నీటితో శ్రీ స్వామికి విన్నవిస్తే ఆ రాత్రే శ్రీ స్వామివారు వారి స్వప్నంలో ఆకు పసరు పూసినట్లు దర్శనమిచ్చి తెల్లవారి నొప్పిలేకుండా చేశారు. ఇంత సులభంగా ప్రసన్నులైన శ్రీ స్వామి వారిని ఎలా సేవించాలో వారి చరిత్ర చదివినాకైనా తెలుసుకుని సేవిస్తే వారు చూపిన కృప సద్వినియోగమౌతుంది. మనం మన పాత సంస్కారాలను వదులుకోలేక ఎంతసేపటికి వారిని కష్టాలు తీర్చమని తిరిగి తిరిగి ప్రార్థించే మన అల్పబుద్ధిని వీడనంత సేపు వారు మన కెన్ని మార్లు సహాయం చేసినా ఆ సహాయమంతా బూడిదలో పోసిన పన్నీరు వంటిదే అవుతుంది. ఆ మహనీయ మూర్తి యొక్క అండ మనకు దొరికాక ఇక సుఖేచ్చ, కావాలి అనే కోరిక ఎంత వదలి వారిని సేవిస్తే అంత ముందుకు పోతాము, అన్ని జీవులలో వెంకయ్య ఉన్నాడని వ్రాసుకోయ్యా అన్న శ్రీ స్వామివారి మాట మీద విశ్వాసముంచి అన్ని జీవులకు సేవ చేయడమే మన ధ్యేయమైననాడు మనం నిజంగా శ్రీ స్వామి వారి భక్తులమై వారు మనపై చూపిన అనంత కరుణను సద్వినియోగం చేసుకొన్న వారమవుతాము. లేకుంటే పొయ్యే వాళ్ళను పోనిచ్చేదే గదయ్యా అన్న లెక్కలోకి చేరుతాము. ఏ మార్గాన్ని ఎన్నుకుంటామో మన స్వేచ్ఛకే వదలి వారు మన ఆచరణకే ఎదురుచూస్తు చిన్మయానందంలో మునిగి యుంటారు.

41. గూడూరు తాలూకా ఓజిలి లోని బాబు అనే 20 సం॥ వయస్సు గల కుర్రవానికి అకస్మాతుగా విపరీతమైన పిచ్చిపట్టగా వారి అన్నగారు అన్ని వైద్యాలు చేసి విఫలమై శ్రీ స్వామివారి వద్దకు వచ్చి ప్రార్థించుకున్నారు. గొలగమూడిలో మూడవరోజుకు చాలా వరకు అతని పరిస్థితిలో మార్పు వచ్చినది. వారం రోజులకు ఆరోగ్యంగా మామూలు మనిషైపోయాడు. వాళ్ళన్నగారి విశ్వాసం మాటలలోనేగాక భావంలో ఎంత గొప్పగా ఉండేదో చూడండి. శ్రీ స్వామి దర్శనార్థమై వచ్చిన భక్తులు హైదరాబాద్ ఎర్రగడ్డలో చేర్చమని కొందరు, పాల్చూరు, లేక కాక్కుపల్లికి పోతే ఆకు పసరు అంటి 101 బిందెలు నీరు తలపై పోస్తే వెంటనే పోతుందని సలహా ఇస్తుంటే బాబు అన్నగారు మాత్రం అందరికీ ఒకే మాట చెప్పేవాడు. మా వానికి బాగైతే శ్రీ స్వామివారికి ఒక టెంకాయ కొడతాను. చస్తే ఇక్కడే పూడ్చేసి పోతాను. ఇంకెక్కిడికీ తీసుకు పోలేనని దిమాక్కే బాత్ (మనసుతో చెప్పెమాట) కాక దిల్‌కే బాత్ (హృదయ పూర్వకమైన మాట) చెప్పేవాడు. అంత హృదయ పూర్వకమైన భావన ఉండబట్టే మూడవ నాటికి పూర్తిగా నయమయింది. శ్రీ స్వామి వారి ఆజ్ఞ అయినంత వరకు కూలిచేసుకొని బ్రతుకుతూ శ్రీ స్వామికి నిత్యం ప్రదక్షిణలు చేస్తూ శ్రీ స్వామివారి ఆజ్ఞ అయ్యాకనే గొలగమూడి వదిలిన భాగ్యశాలి.



42. వసస్థలిపురం శ్రీమతి శోభగారు వారికి 1992 లో చర్మవ్యాధి వచ్చి ముఖమంతా కాలిన మచ్చల మాదిరిగా చాలా వికారంగా తయారయింది. దురద ఇంక వంటి మీద కూడా అక్కడక్కడ మచ్చలు వచ్చి ఎన్ని మందులు వాడినా తగ్గలేదు. నెల రోజులయ్యింది. వాళ్ళ అన్నగార్లు డాక్టర్లు, వారు కూడా మందులు వాడి విసిగిపోయారు. వొళ్ళంతా పాకిపోయింది. అట్టి బాధతో చిత్రంగా శ్రీ స్వామి వారి లీలలు చదివి "స్వామీ నా పాప ఫలమేమైనా ఉంటే దాన్ని పరిహరింప చేసి నాకు దీన్ని తగ్గించి మీ మీద సంపూర్ణ విశ్వాసం ఉండేటట్లు అనుగ్రహించు తండ్రీ ఒక వారం రోజులు మీ విభూమి రాస్తాను" అని చెప్పుకుని మందులు మానేసి విభూది వ్రాసారు. నాలుగు రోజులలోనే ముఖమే కాదు వంటి మీద చూద్దామన్నా ఒక్కమచ్చ లేకుండా పోగొట్టారు శ్రీ స్వామివారు. వారి విశ్వాసం మెంతటిదో తెలియదు. విశ్వాసం లేకపోయినా ఈ అనుభవం ద్వారా ఆమె హృదయంలో శాశ్వతంగా విశ్వాస బీజం నాటి దాన్ని మొలిపించారు. ఆ మొలకను జాగ్రత్తగా మనలోని దొంగలు పాలు గాకుండా ఎరువు నీరు పోసి మహా వృక్షంగా పెంచుకోవడం మన బాధ్యత. ఆ బాధ్యత మరచిపోతే వారు చూపిన కృపంతా అడవి గాచిన వెన్నెల అవుతుంది.

43. డి. నాగేశ్వరరావు గారు (దమ్మపేట) వారికి శ్రీ స్వామి ఒక స్వప్నంలో దర్శనమిచ్చి చెప్పిన మాటలు అర్థంకాక వారు శ్రీ స్వామిని తెల్లవారి కన్నీటితో అర్థం అయ్యేటట్లు చెప్పమని